


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 సంచిక : 269 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 3 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :269 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 3 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





## అమరావతిపై జగన్ వైఖరి
# బాధ్యతారాహిత్యం

- వైసీపీ ప్రభుత్వం అమరావతిని అల్లకల్లోలం చేసిందన్న రాంప్రసాద్ రెడ్డి
- అమరావతి రైతుల కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని మండిపాటు
- అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ అనుసరిస్తున్న వైఖరిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన.. అమరావతి గురించి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారా హిత్యమైనవని మండిపడ్డారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది

- మిగతా 2లో

## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు
- ప్రత్యేక డివిజన్‌తో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని సూచన

- మిగతా 2లో



## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు
# తీవ్ర ఆగ్రహం..

- ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై రఘురామ ఆగ్రహం
- తనపై అసత్య ఆరోపణలు చేశారని మండిపాటు
- హింసను ప్రేరేపించే వారిపై చర్యలు తీసుకోవడాన్ని ప్రభుత్వానికే వదిలేస్తున్నానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భీమవరంలో జరిగిన ఒక సమావేశంలో

- మిగతా 2లో

## ఏలూరులో అగ్ని ప్రమాదం.. ఇద్దరు మహిళలు సజీవదహనం

ఏలూరు జిల్లా వేలేరుపాడులో అగ్ని ప్రమాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. వలగాని సావిత్రి (60), పూలమ్మ (65) నిద్రలోనే ప్రాణాలు విడిచారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి పూలమ్మ తన చెల్లిని చూసేందుకు ఏలూరు వచ్చినట్లు తెలుస్తోంది. మంటల ధాటికి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటలు వ్యాపించి పొరుగున ఉన్న మరో ఇల్లు కూడా కాలిబూడిదైంది.



# పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..
## భారీగా పోలీసుల మోహరింపు

- హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ
- గచ్చిబౌలిలో జరగాల్సిన కార్యక్రమానికి శాంతిభద్రతల కారణాలు
- అనుమతి కోరుతూ జనసేన వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు
- పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- నివాసం వద్దకు చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పవన్ తన

- మిగతా 2లో





## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?
# రావొద్దనడానికి మీరెవరు

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో

# "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

## ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ

- మిగతా 2లో

# పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు



- పవన్ కల్యాణ్ పై మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నటుడిగా పవన్ ను ఇష్టపడతామన్న మహేష్ గౌడ్
- రాజకీయపరంగా వ్యతిరేకిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పవన్ కల్యాణ్‌పై తనకు ఉన్న వ్యక్తిగత అభిమానానికి, రాజకీయాలకు


- మిగతా 2లో

# తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు
- హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష
- రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపు

- మిగతా 2లో



# ఎడిటర్ వ్యూ

## మీ జాగీరా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. జనసేన తెలంగాణలో ఉంటుందని, ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. ఎన్నికల్లో దేశంలో ఎవరైనా, ఎక్కడైనా పోటీ చేయవచ్చని చెప్పారు. అంతేకాదు తాను తెలంగాణలో సమస్యలపై పర్యటిస్తానని కూడా పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తెలంగాణలో పర్యటించడానికి తాను సిద్ధమని పవన్ కల్యాణ్ తెలిపారు. తాను భయపడి వెనక్కు వెళ్లే వాడిని కానన్న పవన్ కల్యాణ్ తనకు తెలంగాణ నేల అంటే ఎంతో ఇష్టమని అన్నారు.

తెలంగాణలో అనేక మంది ఆంధ్ర కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని, అనేక మంది పత్రికాధిపతులు ఇక్కడే తమ కార్యాలయాలను నడుపుతున్నారని, వారిపైన లేని ఆంక్షలు తనపైన ఎందుకని పవన్ కల్యాణ్ అన్నారు. ఇలాగయితే పరిశ్రమలు తెలంగాణకు ఎలా వస్తాయి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణలో కొందరు కావాలని ఈ రగడ సృష్టిస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఇటువంటి బెదరింపులకు తాను భయపడేది లేదని చెప?పరు. తాను కేసీఆర్, రేవంత్ రెడ్డి గురించి ఏనాడైనా మాట్లాడానా? అని పవన్ కల్యాణ్ నిలదీశారు.

### ఏపీ వాళ్లను అనలేదా?

తాను కోనసీమ కొబ్బరి చెట్లు తెలంగాణ వాళ్ల దిష్టి తగిలి మాడిపోయాయని అంటున్నారని, అలాగయితే ఆంధ్రప్రజలపై కొందరు ఎంత విషం చిమ్మారని అన్నారు. తెలంగాణ దేశంలో అంతర్భాగం అన్న విషయాన్ని మర్చిపోవద్దని పవన్ కల్యాణ్ అన్నారు. వైఎస్ హయాంలో ఇలాగే ఎగిరిన కొందరు ఎగిరితే తన్ని తగిలేశారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. తాను తెలంగాణలో గొడవలు సృష్టించడానికి రాలేదని అన్నారు. ఈ రగడ వెనక ఎవరున్నారో తనకు తెలుసునన్న పవన్ కల్యాణ్ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు గురించి మాట్లాడితే తప్పు పడతారా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తన ఇంటి అడ్రస్ చెప్పడానికే ఇక్కడ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశానని చెప్పారు.

## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

- మొదటి పేజి తరువాయి

పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు.

రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు దూసుకుపోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో తెలుగు వారు మరెన్నో విజయాలను సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, అత్యున్నత జీవన ప్రమాణాలను సాధించాలని ఆకాంక్షించారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధన కోసం రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేస్తూ, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏటా కోట్లాది మంది భక్తులు సందర్శించే తిరుపతిలో రైల్వే సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు.తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని రైల్వే స్టేషన్లు... గుంతకల్, విజయవాడ, గుంటూరు, చెన్నై డివిజన్ల కింద ఉన్నాయని, దీనివల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఒకే ప్రాంతం నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటం వల్ల ప్రయాణికుల నిర్వహణ, భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.2024లోనే తిరుపతిని సుమారు 2.5 కోట్ల మంది భక్తులు సందర్శించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న నగరానికి ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే, లక్షలాది మంది యాత్రికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చని సూచించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన నేపథ్యంలో, తిరుపతి డివిజన్ డిమాండ్‌ను కూడా పరిశీలించాలని ఆయన కోరారు.

# పంచ పాండవులు..!

- ద్వారకాతిరుమలలో దర్శనాల దందా..?
- జంట గోపురాల వద్ద ఎవరి హవా..?
- దేవస్థానానికి సంబంధం లేని వ్యక్తులకే ప్రత్యేక అధికారాలా..?
- అంతరాలయ దర్శనాల పేరుతో వేలల్లో వసూళ్లా..?
- ఆలయాన్ని శాసిస్తున్న 'పంచపాండవులు' ఎవరు..?
- విఐపీ దర్శనాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నది ఎవరు..?
- దేవస్థాన ఆదాయానికి గండి పెడుతున్న అదృశ్య శక్తులు ఎవరు..?
- భక్తుల విశ్వాసాన్ని వ్యాపారంగా మార్చుకున్నది ఎవరు..?







**ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్ పెన్ పవర్, ఏలూరు/ ద్వారకా తిరుమల, జూన్ 02:** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో దర్శనాల వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేక దర్శనాలు, అంతరాలయ దర్శనాల పేరుతో కొందరు వ్యక్తులు భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి.దేవస్థానానికి అధికారికంగా ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ప్రభావం చూపుతున్నారనే చర్చ భక్తుల్లో జోరుగా సాగుతోంది. జంట గోపురాల పరిసర ప్రాంతాల్లో వీరి హవా నడుస్తోందని, ఆలయ వ్యవహారాల్లో అనధికార జోక్యం పెరిగిందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

### ప్రత్యేక దర్శనాలకు ప్రత్యేక రేట్లా..?

భక్తుల కథనం ప్రకారం, అంతరాలయ దర్శనం కల్పిస్తామంటూ కుటుంబానికి రూ.5 వేల వరకు, విఐపీ దర్శనాల పేరుతో ఒక్కో వ్యక్తి నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. నగదు రూపంలోనే కాకుండా డిజిటల్ చెల్లింపుల ద్వారా కూడా లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అధికారిక విధానానికి తూట్లు..?

దేవస్థానం ద్వారా విఐపీ దర్శనాలకు ప్రత్యేక విధానం అమలులో ఉన్నప్పటికీ, అధికారిక రిజిస్టర్‌లో నమోదు లేకుండానే కొందరికి దర్శనాలు కల్పిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల వివరాలు నమోదు చేయకుండా నేరుగా అంతరాలయ దర్శనాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ఎవరి అండదండలు..?

ఈ వ్యవహారాల వెనుక కొందరు అధికారుల ఆశీస్సులు ఉన్నాయా..? లేక దేవస్థాన వ్యవస్థలోని కొందరి సహకారంతోనే ఈ దందా కొనసాగుతోందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థాన సిబ్బందికి సంబంధం లేని వ్యక్తులు ఆలయ ఆవరణలో ఇంత స్వేచ్ఛగా వ్యవహరించడం వెనుక అసలు కారణాలేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### 'పంచపాండవులు' ఎవరు..?

ద్వారకాతిరుమలలో ప్రస్తుతం ఐదుగురు వ్యక్తుల బృందం అన్ని వ్యవహారాలను శాసిస్తోందంటూ స్థానికంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. భక్తుల మధ్య వీరిని "పంచపాండవులు"గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దర్శనాలు, సిఫార్సులు, ప్రత్యేక ప్రవేశాలు, అధికారులతో అనుసంధానం వంటి అంశాల్లో వీరి పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సీసీ కెమెరాల్లో ఏమి నమోదైంది..?

ఇటీవల ఈ వ్యవహారంపై కొందరు అధికారులు దృష్టి సారించి సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించినట్లు సమాచారం. కొందరిని మౌఖికంగా హెచ్చరించినట్లు ప్రచారం జరిగినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

స్థానికులకు ఒక న్యాయం... దందాలకు మరో న్యాయమా..?

ఆలయ నిబంధనల విషయంలో స్థానిక గ్రామాల భక్తులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధికారులు, దర్శనాల పేరుతో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ వ్యవహారాలపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### సమగ్ర విచారణ జరగాల్సిందే..

ద్వారకాతిరుమల వంటి ఆధ్యాత్మిక క్షేత్ర ప్రతిష్ఠకు భంగం కలిగించేలా జరుగుతున్నాయంటూ వస్తున్న ఆరోపణలపై దేవాదాయ శాఖ, దేవస్థానం పాలకవర్గం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దర్శనాల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంతో పాటు, దేవస్థాన ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఎపిసోడ్-2 లో...**

**"పంచపాండవులు ఎవరు?", "జంట గోపురాల వద్ద ఎవరి హవా?",**

**"అంతరాలయ దర్శనాల వెనుక అసలు మెకానిజం ఏమిటి?"**

**"పెన్ పవర్ " ప్రశ్నించడం మన హక్కు...**

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు

- మొదటి పేజి తరువాయి

ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

### విభజన తీరునే వ్యతిరేకించాను

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

### క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం..

- మొదటి పేజి తరువాయి

సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టాలని అన్నారు. తానే స్వయంగా 4,000 ఎస్సీ, ఎస్టీ కేసులపై ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ మాట్లాడటంపై రఘురామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీ సీఐడీకి, సాధారణ ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులకు ఎలాంటి సంబంధం ఉండదని... అత్యంత సంచలనమైన కేసులు ఉంటే తప్ప, సీఐడీ పరిధిలోకి 200 కేసులకు మించి తీసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు.

అలాంటిది 4,000 కేసుల్లో ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడటం చూస్తుంటే, గతంలో జరిగిన తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్ర ఉందనే విషయం క్లియర్‌గా అర్థమవుతోందని రఘురామకృష్ణరాజు విమర్శించారు. అసలు ఛార్జిషీట్లు వేయించడంలో ఆయనకున్న సంబంధం ఏంటో పోలీసులు తేల్చాలన్నారు. అలాగే ఆ సమావేశంలో ఢిల్లీ నుంచి వచ్చిన జాన్‌మార్క్ అనే వ్యక్తి.. 'వాళ్లను వేసేయాలి, వీళ్లను వేసేయాలి' అంటూ హింసను ప్రేరేపించేలా పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉన్న వేళ, ఇలా హింసను ప్రేరేపిస్తూ మాట్లాడే వారిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది కూటమి ప్రభుత్వ విచక్షణకే వదిలేస్తున్నానని రఘురామ పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..

- మొదటి పేజి తరువాయి

ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2,000 మందితో నిర్వహించే ఈ ఇండోర్ సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరింది.అయితే, శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వంటి కారణాలను చూపుతూ సైబరాబాద్ పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. మంగళవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం జనసేన పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో పవన్ కళ్యాణ్ తన నివాసం నుంచే సాయంత్రం 4:30 నుంచి 5:30 గంటల మధ్య మీడియా, పార్టీ నేతలతో మాట్లాడతానని ప్రకటించారు. ఈ సమాచారంతో కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలిరాగా, పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్‌ను ఒక నటుడిగా తామంతా ఇష్టపడతామని, అయితే రాజకీయ పరంగా మాత్రం ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. "పవన్ కల్యాణ్ ఆంధ్ర మూలాలు ఉన్న నాయకుడు. నటుడిగా ఆయనపై మాకు గౌరవం ఉంది, కానీ రాజకీయంగా మేము ఆయనతో విభేదిస్తాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ.. ఆయనను తెరవెనుక నుంచి ఎవరో వేరే వ్యక్తులు నడిపిస్తున్నారని ఆరోపించారు.

## అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

- మొదటి పేజి తరువాయి

గత వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి, రాజధాని నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి.. ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఎండగట్టారు.అమరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసి, వేలాది కుటుంబాలను గత వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా, ఇప్పుడు అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ, నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, రాష్ట్ర గౌరవ ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తున్నాయని స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని, దీనిపై జగన్ రాజకీయాలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

# తోక ముడిచిన సోమిరెడ్డి


నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

కావలి పెన్ పవర్( స్టాఫ్ రిపోర్టర్ ) జూన్:2 నెల్లూరు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమంటూ విసిరిన సవాల్ ను నేను స్వీకరించడంతో, తోకముడిచి పారిపోయాడు... సోమిరెడ్డి ఆవేశంగా సవాల్ విసిరి, తర్వాత ఆలోచించుకుని పత్తా లేకుండా పోయాడు... సోమిరెడ్డికి స్పష్టంగా చెప్పాం, నీవు విసిరిన సవాల్ ను స్వీకరిస్తున్నాం, పొదలకూరు మండలంలో జరిగిన అభివృద్ధి , సోమిరెడ్డి అవినీతిపై, చర్చకు సిద్ధమంటూ, సోమిరెడ్డి నేరుగా రావాలని తేల్చి చెప్పా... సోమిరెడ్డి విసిరిన సవాల్ పై నిలబడలేక, చెంచాలను ఉసుగొలిపి, ఇంజనీరింగ్ అధికారులను తోడిచ్చి పంపిస్తానంటూ, ప్రకటన చేశాడు. సోమిరెడ్డి చెంచాలకు రాబోవు రోజుల్లో సర్వేపల్లి ప్రజలే, సమాధానం చెబుతారు అని ఆయన అన్నారు ఇరిగేషన్ అధికారులు రాబోవు రోజుల్లో , విజిలెన్స్ అధికారులకు ,ఏసీబీ అధికారులకు ,వాళ్లు చేసిన దొంగ బిల్లులపై, వివరణ ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది... నాసిరకం పనులతో కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న, సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుల పై, విచారణ జరిపించి, రైతులను అడ్డుపెట్టుకొని తిన్న డబ్బు అంతా కక్కిస్తాం... సోమిరెడ్డి మాటలు విని దొంగ బిల్లులు చేసి, వాటాలు పంచుకుంటున్న ఇరిగేషన్ అధికారులు, ఉద్యోగాలు కోల్పోయి వీధిన పడడం ఖాయం అన్నారు సోమిరెడ్డికి ఇప్పటికైనా సిగ్గు, శరం, ఉంటే నేను ప్రకటించినట్లుగా, సోమిరెడ్డి ఒంట్లో చీము ,నెత్తురు ప్రవహిస్తుంటే ,ఇప్పటికైనా సోమిరెడ్డి నేరుగా తాను విసిరిన ఛాలెంజ్ మీద నిలబడి, రైతులు, ప్రజల మధ్య, పొదలకూరు మండల అభివృద్ధిపై, తన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధపడాలి... సోమిరెడ్డి బహిరంగ చర్చకు సిద్ధపడితే, స్వయంగా నేనే వచ్చి, గ్రామాలన్నీ పర్యటించి, మా హయాంలో, తెలుగుదేశం హయాంలో, జరిగిన అభివృద్ధి, సోమిరెడ్డి అవినీతి తోపాటు, మా హయాంలో ఏదైనా అవినీతి జరిగి ఉన్నా, సోమిరెడ్డికి బహిరంగ చర్చిలో పాల్గొని ,బహిర్గతం చేసే అవకాశం ఉంటుంది. సోమిరెడ్డి రైతులను అడ్డుపెట్టుకుని, కోట్లాది రూపాయలు కొల్లగొడుతూ, దొంగ నాటకాలు మానితే మంచిదని హితవు చెబుతున్నాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మాజీ మంత్రి ఉమ్మడి

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

## జెఈఈ అడ్వాన్సుడ్ లో మదర్ థెరిసా విద్యార్థి సాయిషణ్ముక ఉత్తమ ర్యాంకు

పలమనేరు,పెన్ పవర్, జూన్ 02, మే నెలలో జరిగిన జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో గంగవరం మండలం లోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలోని ఎంపీసీ గ్రూపు విద్యార్థి సాయిషణ్ముక జాతీయ స్థాయిలో 6139 ర్యాంకు సాధించినట్లు కళాశాల కరెస్పాన్డెంట్ ఎం.రవీంద్రబాబు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని మరియు అతని తల్లిదండ్రులను,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందాన్ని కరెస్పాన్డెంట్ రవీంద్రబాబు,చైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి తదితరులు అభినందించారు.



## నాయకత్వ లక్షణాలు పెంపొందే విధంగా బాలల పార్లమెంట్ ఏర్పాటు.





అమరావతి పెన్ పవర్,జూన్ 2 పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ ఏర్పాటు చేసి అందులోని బాలలకు నాయకత్వ లక్షణాలు పెంపొందే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ సుపీరియర్ సిస్టర్ యాంటో పాల్గొని మంత్రులుగా ఎన్నికైన బాలలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రులుగా ఎన్నికైన వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లేమల్లె గ్రామ మహిళా పోలీస్ ఈశ్వరి పాల్గొని మంత్రులుగా ఎన్నికైన బాలలకు నాయకత్వ లక్షణాలు చిన్ననాటి నుంచే పెంపొందించుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులని ఈ బాలల పార్లమెంట్ గ్రామ అభివృద్ధి కోసం బాలల రక్షణ కోసం ఉండేలా చూసుకోవాలని బాలలకు సంబంధించిన ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చు అలాగే సచివాలయ సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేమల్లె గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలత, అంగన్వాడి టీచర్ ఉదయ్ కుమారి, డ్వాక్రా అని మేటర్, సంస్థ సిబ్బంది దిలీప్ కుమార్ విమల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి సిఐ గంగాధర్

ఆత్మకూరు పెన్ పవర్ జూన్ 2. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి లేకుంటే చర్యలు తప్పవు.. సీఐ గంగాధర్ ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సీఐ గంగాధర్, ఎస్సై జంపాని కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ డిపో ప్రాంతం నుంచి సత్రం సెంటర్ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వాహనాల పత్రాలు, నిబంధనల అమలును పరిశీలించారు. రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు చలానాలు విధించారు. ప్రజలు ట్రాఫిక్




నియమాలు పాటించాలని పోలీసులు సూచించారు.

## రైలు కింద పడి యువకుడు మృతి.

తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,జూన్ 2. తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సమీపంలో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. తిరుపతి రైల్వే జి ఆర్ పి పోలీసుల వివరాల మేరకు.... 25 నుండి 30 సంవత్సరాల వయసు ఉన్న యువకుడు రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తిరుపతి రైల్వే స్టేషన్ మేనేజర్ ద్వారా ఫిర్యాదు అందింది అన్నారు. రైల్వే అధికారుల సమాచారం మేరకు ఆత్మహత్య చేసుకున్న ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించి మృతదేహాన్ని రుయా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించిన ఎడల రైల్వే పోలీసులను సంప్రదించాలంటూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. Ci. 9247575618. si. 9247575619.



## కావలి రవాణా శాఖ కార్యాలయం అంటేనే బెంబేలెత్తిపోతున్న వాహనదారులు

కావలి పెన్ పవర్,జూన్ 2 నెల్లూరు జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పరిధిలో ఉన్న కావలి నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి రుద్రకోట హైవే ప్రక్కన రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అడ్డగా మారింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని పలువురు వాహనదారులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు, ఈ కార్యాలయం పేరు వినగానే వాహనదారులకు వెన్నులో వణుకు పుడుతుంది, దీనికి కారణం లేకపోలేదు, ఏదైనా ఒక వాహనదారుడు ఈ కార్యాలయానికి తమ తమ వాహనాలకు సంబంధించిన కాగితాలను అధికారుల వద్దకు తీసుకువెళ్తే లేనిపోని షాకులు చెబుతూ వాహనదారులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు తీవ్రస్థాయిలో పిలిపిస్తున్నాయి, ప్రధానంగా కావలి రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక రవాణా శాఖ అధికారి ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను ఈ కార్యాలయంలోనే అడ్డగా మార్చుకొని వారి ద్వారా నజరాణాలు అందిన కాడికి ముక్కు పిండి వసూలు చేసుకుంటూ గుట్టు సప్పుడు కాకుండా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా పలువురు వాహనదారుల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారికి సంబంధించిన వాహనాల పత్రాలను తీసుకొని తిప్పుతూ ఓ పది రోజుల తర్వాత రండి అప్పుడు పనులు చేస్తాం ఇప్పుడు బిజీగా ఉంది అని చెబుతుంటాడని ఒక రవాణా శాఖ అధికారి ఆగడాలు అన్నీ ఇన్ని కావని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు, మేము మా పై ఆఫీసర్లకి మేము కాస్తో కూస్తో నజరాణాలు సమర్పించుకోవాల్సిందేనని దాన్నిబట్టి మీరు అర్థం చేసుకోవాలని పలువురు వాహనదారులతో అన్నట్లు ఆరోపిస్తున్నారు ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుందని రేటును బట్టి పనులు జరుగుతాయని ఒకవేళ ఎవరైనా ఓ ఇద్దరూ ప్రైవేటు వ్యక్తులకి వ్యతిరేకముగా మాట్లాడిన వారికి ఇక్కడ పనుల విషయంలో మాత్రం శంకరగిరి మాన్యాలు చూపిస్తారని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు, సాక్షాత్తు రవాణా శాఖ కార్యాలయం ప్రాంగణం లోపల ఏకముగా మినీ కిచెన్ రూమ్ ఏర్పాటు చేసుకొని అందులో వంట సామాగ్రిని కూడా నియమించుకొని ఇక్కడ ప్రతిరోజు ఫుడ్ కర్రీస్ తయారు చేసుకుని ఇక్కడే తింటుంటారని ఈ విషయం ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వీరు వివరించడం ఎంతవరకు సమంజసం అని వాహనదారులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ట్రైన్ చేయాలంటే వాహనం ఒక ప్రైవేటు వ్యక్తికి ముందుగా తాను అడిగిన కాడికి సమర్పించుకుంటే తప్ప ఆ వాహనాన్ని ఆ ఒకటిన్నర నిమిషం సేపు లోపల అందిన కాడికి గుంజుకుంటాడని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు, మరొక కుక్ ప్రైవేటు వ్యక్తి సాయంత్రానికి లేదా మొరుసటి రోజు సాయంత్రానికి ఎన్ని పనులు పూర్తయినాయి ఎంతమంది డబ్బులు ఇవ్వాలి ఎవరు సిఫారస్తు చేయించినారు పలువురు ప్రైవేటు వ్యక్తుల వద్ద కి వెళ్లి అవినీతి సొమ్ము వసూలు చేసుకుని గుట్టు సప్పుడు లేకుండా కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు అధికారులకి ఒక రవాణా శాఖ



అధికారికి సమర్పించుకుంటూ ఉంటాడని అతని వల్లే వీరు అక్రమ సంపాదన సంపాదించుకుంటారని సర్వత్ర వాహనదారులు ఆరోపిస్తున్నారు, కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉంది ఇక్కడ అధికారులు వ్యవహార శైలి ఒక అధికారి కి ఎవరైనా ఎదురు తిరిగి ప్రశ్నిస్తే వారి ఫైల్ తీసుకొని మరుసటి రోజు పనులు పూర్తి చేస్తామని వారికి నమ్మ చెప్పి తరువాత వారికి శంకరగిరి మాన్యాలు చూపించడం వల్ల వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు, ఈ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు అధికారుల అవినీతి త్వరలో ప్రకటిస్తాము ఏది ఏమైనప్పటికీ కావాలి రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక రవాణా శాఖ అధికారి కనుసన్నంలోనే ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు దంతాలు వసూలు చేసి ఆంజనేయ కాడికి వసూలు చేసి వారికి సమర్పించుకోవడం వల్లే కుక్కు ప్రైవేటు వ్యక్తి ఒకరు వాహనం నడిపే వ్యక్తి మరొకరు ఈ ఇద్దరు ప్రైవేట్ వ్యక్తుల వల్ల ఈ కార్యాలయంలో అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా కావాలి శాసనసభ్యుడు డైనమిక్ లీడర్ అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు అందరివాడు అయినటువంటి కావలి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు కావ్య కృష్ణారెడ్డి పై విషయం పై వెంటనే స్పందించి వాహనదారుల పక్షాన నిలిచి అవినీతికి పాల్పడుతున్న అధికారుల పట్ల ఒక రవాణా శాఖ అధికారి వ్యవహార అవినీతిపై ఆయనకు సహకరిస్తున్న ఒక కుక్కు మరియు కారు నడిపే ప్రైవేటు వ్యక్తి ఒకరు పై తక్షణమే చర్యలు తీసుకొని విచారణ చేపట్టి రవాణా శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న వాహనదారులకు న్యాయం జరిగే విధంగా పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేసుకుంటున్నారు

## కావలిలో కల్వర్టు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్





కావాలి పెన్ పవర్,జూన్ 2 పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డు అంబేద్కర్ నగర్‌లో జరుగుతున్న కాలువ కల్వర్టు నిర్మాణ పనులు కావలి పురపాలక సంఘ కమిషనర్ శ్రావణ్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కల్వర్టు నిర్మాణ పనులను మరింత వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# “ప్రజలను వంచించిన చంద్రబాబు ప్రభుత్వం - కాకాణి”










కావలి పెన్ పవర్( స్టాప్ రిపోర్టర్ ) జూన్:2 నెల్లూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్ నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత గారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి “వెన్నుపోటుకు రెండేళ్లు” నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను , బుక్ లేట్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

- - చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు’ అనే నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతేక నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్ అన్న ఆవిష్కరించగా, ప్రత్యేక బుక్‌లెట్‌ను శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్ విడుదల చేశారు.

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనలు, పార్టీ ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మూడు ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టాం

- ప్రజలు తీర్పునిచ్చి (ఎన్నికల ఫలితాలు వచ్చిన) రోజైన జూన్ 4వ తేదీని పురస్కరించుకుని ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక నీరసన ఏర్పాటు చేస్తాం

- గత ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలు, “ప్రతి కుటుంబానికి ఇంత మొత్తంలో అందిస్తాం” అంటూ బాండ్ల రూపంలో చేసిన ప్రమాణాలు, పత్రికా ప్రకటనల ద్వారా ఇచ్చిన హామీలను, మోసాలను ఈ కార్యక్రమంలో ప్రజల ముందు ఉంచుతాం

- చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇస్తానన్న హామీలలో వేటిని అమలు చేయకుండా ప్రజలను ఏ రకంగా మోసగించారో, ఏ విధంగా వెన్నుపోటు పొడిచారో ఈ కార్యక్రమాల ద్వారా ప్రతి మండల స్థాయిలో ప్రజలకు సమగ్రంగా వివరిస్తాం

- చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీల ప్రతులను జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాల్లో జూన్ 4వ తేదీన దహనం చేస్తాం

- చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన మోసాలు, ప్రజలను వంచించిన తీరుపై వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా జూన్ 8, 9 తేదీల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తాం

- ఈ సదస్సులు బహిరంగ సభలు లేదా ర్యాలీల తరహాలో కాకుండా, టౌన్ హాల్ స్థాయిలో ‘ఇండోర్’ (పరిమిత హాల్లో) సమావేశాలుగా సాగుతాయి. విద్యార్థులు, యువత, మహిళలు, నిరుద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలతో కలిసి ముఖాముఖి చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం

- చంద్రబాబు చేసిన మోసాలను భవిష్యత్తులో ప్రజల్లోకి ఏ విధంగా బలంగా తీసుకెళ్లాలనే అంశంపై ఈ చర్చాగోష్టి కార్యక్రమంలో చర్చిస్తాం

- ?జూన్ 12 తేది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో “చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు” అనే పేరుతో భారీ ఎత్తున ర్యాలీలు, నిరసనలు చేపడుతాం

- చంద్రబాబు అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను ఏ విధంగా మోసం చేశారో ఈ కార్యక్రమాల ద్వారా ఎండగడతాం

- వెన్నుపోటుకు రెండేళ్లకు సంబంధించి స్పష్టంగా చంద్రబాబు ప్రజలను ఏ విధంగా వంచించాడో అన్నీ వివరంగా ఉన్నాయి

- చంద్రబాబు అధికారంలోకి వచ్చినాక ఏ విధంగా మోసం చేశాడు, జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి కూడా క్లుప్తంగా ఈ బుక్ లో వివరించాం

- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్ల సంక్షేమ పాలనలో ?డిబిటి,నగదు బదిలీ ద్వారా ?లబ్ధిదారుల 8 కోట్ల 70 లక్షల 6 వేల 898 మంది (కుటుంబాలకి డి బి టి పద్ధతిలో ) బదిలీ చేసిన మొత్తం: ?2,73,756 కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడ్డాయి.

- ?నాన్-డిబిటి ద్వారా ?ఇళ్ల పట్టాలు, వైఎస్సార్ చేయూత, విద్యా కానుక వంటి ఇతర పథకాల ద్వారా 4 కోట్ల 49 లక్షల 67 వేల 502 మందిలబ్ధి దారులకు??1,84,604.32 కోట్లు జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలకు అందజేయడం జరిగింది

- 13,19,74,400 మంది లబ్ధిదారులకు, 4,58,360 కోట్ల రూపాయలు జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు చేరవేస్తూ అద్భుతమైన సంక్షేమ పాలన అందించారు

- జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ వివరాలన్నింటినీ చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ఏ విధంగా అమలు కాలేదో కూడా క్లుప్తంగా ఈ పుస్తకంలో పొందుపరిచాం

- ?ఎన్నికల ముందు ప్రతి ఇంటికీ ‘సూపర్ సిక్స్’ పథకాలను చేరుస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, అధికారం లోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడు

- ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయాననే కనీస బాధ కూడా లేకుండా, ప్రజలకు మొహం ఎలా చూపించాలనే ఆలోచన కూడా లేకుండా చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహిస్తున్నాడు

- మహానాడు సభల్లో ‘సూపర్ సిక్స్.. సూపర్ హిట్’ అని ప్రకటించుకోవడం చంద్రబాబుకే చెల్లింది.

- ఈ విషయాన్ని ప్రతిపక్షాలు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజలందరూ కూడా చర్చించుకుంటున్నారు

- సూపర్ సిక్స్’ హామీలలో భాగంగా 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళకు నెలకు ?1500 చొప్పున ఏడాదికి ?18,000 ఇస్తామని నమ్మించారు.

- ఈ రెండేళ్లలో ప్రతి మహిళకు ?36,000 చొప్పున ప్రభుత్వం బాకీ పడింది ,

- దీనిపై సమాధానం చెప్పకుండా చంద్రబాబు తప్పించుకుంటున్నాడు

- ఇప్పటికే మూడు బడ్జెట్లు దాటిపోయాఐ మిగిలిన రెండు బడ్జెట్లలోనూ ఈ నిధులు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు

- నిరుద్యోగులకు నెలకు ?3,000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా రెండేళ్లలో ప్రతి నిరుద్యోగికి ?72,000 చొప్పున బాకీ పడ్డాడు,దీనిపై అసలు నోరు మెదపడం లేదు

- ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి, ఆ తర్వాత నగదు బదిలీ అంటూ ప్రజలను అయోమయంలో పడేశారు

- మొదట్లో ఒక సిలిండర్ ఇచ్చి, ఆ తర్వాత మూడు సిలిండర్ల డబ్బులు ఒకేసారి వేస్తామని రకరకాల మాటలు మార్చారు . ప్రస్తుతం మార్కెట్లో గ్యాస్ సిలిండర్లు లేవు గానీ, చంద్రబాబు చెప్పిన ‘గ్యాస్’ (అబద్ధాలు) మాత్రమే మిగిలింది

- చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు

- గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ పేదలను ఆదుకునేవారు

- చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక గత రెండు సంవత్సరాలుగా ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్లలో కోతలు విధిస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు

- దివ్యాంగుల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు , కనీసం వికలాంగుల శాఖకు ఒక అధికారిని కూడా నియమించలేదు

- జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ‘నాడు-నేడు’, ‘గోరుముద్ద’, మరియు విద్యార్థులకు కిట్ల పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు,ప్రభుత్వ స్కూళ్లలో “నో వేకెన్సీ” బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది

- కూటమి ప్రభుత్వంలో పాఠశాలలను పట్టించుకునేవారు లేక విద్యా వ్యవస్థ వెలవెలబోతోంది , ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత కరువైంది

- ఫీజు రీఇంబర్స్‌మెంట్ సకాలంలో అందించకపోవడంతో ఉన్నత చదువులు చదవాలనుకునే పేద విద్యార్థుల ఆశలపై చంద్రబాబు ప్రభుత్వం నీళ్లు చల్లుతోంది

- ఇలా ఎన్నో పథకాలను పేద ప్రజలకు అందజేయకుండా చంద్రబాబు నాయుడు కాలయాపన చేస్తున్నాడు

- చంద్రబాబు ఇస్తానన్న ప్రతి హామీని ప్రజల్లోకి తీసుకువెళ్లి, చంద్రబాబు వైఫల్యాలను ఎండగడు తాం

- జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో చంద్రబాబు మెడలు వంచైనా సరే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి ఒత్తిడి తెస్తాం

- ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే పోరాడుతుంది

- లిపూజితమ్మ మాట్లాడుతూ

- చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు చేసిన మోసాలు ఎంత చెప్పినా సరిపోవు ,

- చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు స్పష్టంగా గా తెలియాలని ఒక పుస్తకం రాయవలసి వచ్చింది

- ఎన్నికల ముందు పిల్లలకు తల్లి వందనం, 18 ఏళ్లు పైబడిన ఆడబిడ్డల నిధి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు అంటూ కోటలు దాటేలా పెద్ద పెద్ద మాటలు చెప్పాడు .. తీరా అధికారంలోకి వచ్చాక వితంతువులకు కూడా పెన్షన్లు ఇచ్చే పరిస్థితి లేదు

- మహిళలకు చంద్రబాబు నాయుడు చేస్తున్న ద్రోహాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు మీకు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయి

- చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేయాల్సిందే

- మహిళల కు ఇప్పటివరకు ఒక్క పథకం కూడా అందక, మహిళలంతా మేము వీళ్లకా ఓట్లేసి గెలిపించుకున్నామని అసహ్యించుకుంటున్నారు

- మేము అన్ని పథకాలు ఇచ్చేసామని కూటమి నాయకులు తమకు తామే శభాష్ అనుకుంటూ తిరగడం సరికాదు

- ఆంధ్రప్రదేశ్‌లో మహిళల భద్రత పూర్తిగా క్షీణించింది , రాష్ట్రంలో మహిళలకు అసలు రక్షణ ఉందా? ప్రతిరోజు ఏదో ఒక చోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి

- అధికార పార్టీకి చెందిన వారు తప్పులు చేస్తే వెనకేసుకొస్తున్నారు , అదే సామాన్య ప్రజలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు

- ?గత ప్రభుత్వంలో ఉన్న ‘దిశ’ యాప్‌ను కాపీ కొట్టి, దానికి ‘శక్తి’ యాప్ అని పేరు మార్చారు

- సొంతంగా ఎలాంటి ఆలోచనలు చేయలేని చంద్రబాబు ప్రభుత్వం, కాపీ కొట్టిన యాప్‌తోనైనా మహిళలకు 100 శాతం న్యాయం చేసిందా అంటే అదీ లేదు కేవలం యాప్ పెట్టి దాన్ని గాలికొదిలేశారు

- మహానాడులో ?స్టేజీలు ఎక్కి మహిళలకు స్కీములు పెట్టామని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అందిస్తామని, మేము లేకపోతే మహిళలకు మనుగడ లేదన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోంది

- మహిళలకు అందిస్తామన్న పథకాలపై ఎన్ని ప్రశ్నలు అడిగినా ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు

- మహిళలకు పూర్తి రక్షణ కలిగింది జగనన్న హయాంలోనే

- పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి

- అందరం కష్టపడి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిని చేసుకునే వరకు అందరం కష్టపడి పని చేద్దాం అని ఆయన అన్నారు

# ఈ నెల 7 నుంచి పండగలా యోగా ప్రత్యేక కార్యక్రమాలు..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, జూన్, 02, ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు జిల్లాస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర-2026 కార్యక్రమాలపై కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతేడాది యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించి.. అందరికీ ఆదర్శంగా నిలిచామని, ప్రపంచ రికార్డులు సైతం సొంతం చేసుకున్నామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్యం, ఆయుష్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మునిసిపల్, విద్య, పర్యాటకం, యువజన సంక్షేమం, క్రీడలు తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా థీమాటిక్ యోగాలో భాగంగా మన జిల్లాలో పోలీస్ థీమ్‌తో యోగా కార్యక్రమం జరగనుందని తెలిపారు. టూరిజం యోగాలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, పవిత్ర సంగమం వద్ద, హరిత బెరం పార్కులో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కులు, మైదానాలు తదితర ప్రాంతంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మునిసిపల్, అర్బన్ ప్రాంతంలోని ప్రతి పార్కులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కూడళ్ల వద్ద స్క్రీన్లపై యోగా ప్రోటోకాల్‌కు సంబంధించిన వీడియోలను ప్రదర్శించాలని సూచించారు. యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ.. ప్రజలు, ప్రజాప్రతినిదులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషిచేసి కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అధికారులతో కలిసి 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ ఆవిష్కరించారు. వెన్యూ మ్యాపింగ్, పర్యవేక్షణ, ప్రజా భాగస్వామ్యం, శాఖల మధ్య సమన్వయంపై జిల్లాస్థాయి కమిటీ ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా. బుల్లయ్య, డా. ఎఎల్ గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. పి.జగదీష్, వైద్యాధికారులు డా. సుకన్య, డా. పద్మజ, డా. లలిత, డా. వాణి, డా. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్థిక భద్రతతోనే మహిళల జీవితాల్లో వెలుగులు : ప్రత్తిపాటి

## సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోతేనే వేగవంతమైన అభివృద్ధి
## సామాజిక సేవా సంస్థలు, సంపన్నులు ప్రభుత్వ ఆశయంలో భాగం కావాలి.
## పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.






చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 2: చిలకలూరిపేట : రెక్కల కష్టం, శక్తియుక్తులతో జీవించే పేద, మధ్య తరగతి మహిళల జీవితాలు మెరుగుపడి, ఆర్థిక భద్రత లభిస్తేనే, సమాజానికి మేలు జరుగుతుందని, ఆ దిశగా స్వచ్ఛంద సంస్థలతో పాటు.. కార్పొరేట్ సంస్థలు తమ సహాయ సహకారాలు అందించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం ఆయన పట్టణ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో జి.డి.యం.సి. చైర్మన్ వడ్డణం హరిబాబు తో కలిసి పాల్గొని, 20 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవల్ని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో సామాజిక, సేవా సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ప్రజా సేవకు రాజకీయాలతో పనిలేదని, మంచి చేయాలనే ఆశయం, ఆలోచన ఉంటే సరిపోతుందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మారుతున్న కాలంతో పాటు.. సంపన్నులు, సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్నవారి ఆలోచనా విధానం మారాలని, అప్పుడే పేదరికమనే జబ్బు మాయమవుతుందన్నారు.

ప్రభుత్వ ఆశయానికి ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, ప్రజల సహకారం తోడైతేనే పీ-4 విజయవంతంగా అమలవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందిమల్ల జయమ్మ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, బోడే రామసుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కాంతయ్య, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చేక్కులు పంపిణీ



వేమూరు( భట్టిప్రోలు పెన్ పవర్ ) జూన్02: నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెంది అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ఉన్న వారి వైద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని, బాధితుల దరఖాస్తులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తమ సిఫార్సు లేఖలతో ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 8 మంది లబ్ధిదారులకు రూ.8,90,874 లు వైద్య సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన వారిలో పెరవలి గ్రామంనకు

జొన్నకూటి వెంకటేశ్వరరావు కు రూ 2,04,560లు,
ఐలవరం గ్రామం నకు చెందిన
కొండ వెంకటరావు కు రూ 1,60,478 లు,
వెల్లబాడు గ్రామ నివాసి
మిరియంపల్లి లక్ష్మీ పద్మ కు రూ 50, 417లు
చావలి గ్రామానికి చెందిన
రావూరి బాల కోటేశ్వరమ్మ కు రూ 2,56,608లు,
యడ్లపల్లి గ్రామ నివాసి
షేక్ గౌస్ బేగం హజ్మా కు రూ 49,319లు,
కొల్లూరు గ్రామ నివాసి
జన్ను మాధవి కి రూ 49,492లు,
కొల్లూరు గ్రామంకు చెందిన
ఆలూరి పిచమ్మ కు రూ 60, 000లు,
బలిజేపల్లి గ్రామంకు చెందిన
వెలగా వెంకటేశ్వర్లు కు రూ 60,000లు

ఈ సందర్భంగా మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని,ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఆనంద బాబు తెలిపారు.మంజూరైన మొత్తాలను మంగళవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేసి వారికి ధైర్యం చెప్పారు.

# రేపు కేరళంలోకి నైరుతి రుతుపవనాలు

త్రివేంద్రం: పెన్ పవర్, జూన్, 02, దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళంలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజా అంచనాల ప్రకారం ఈ నెల 4న కేరళం తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల -- చదువుల్లో.. పతకాల్లో ప్రతిభ..!

చాగల్లు (తూర్పు గోదావరి) :పెన్ పవర్,జూన్ 2 కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. అంతేకాకుండా .... 1966 కాలం నుండి కొనసాగుతోన్న పి. ఎమ్ శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అన్ని వసతులు ఏర్పాటయ్యాయి. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారు. మంగళవారం చాగల్లు మండలంలోని ప్రభుత్వ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్వి.రమణ వివరాలను వెల్లడించారు. సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో నందిగం.భవజ్ఞ 574 మార్కులతో మండలం ప్రథమ స్థానం, చిటికెన. హేమ లక్ష్మి 573 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. క్రీడా పోటీల్లో కూడా ఊనగట్ల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో ద్వితీయ స్థానం, జాతీయస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో 4వ స్థానం సాధించి అనేక పతకాలను సాధించారు. ఈ సంవత్సరం పదిమంది రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొన్నారు. పంతకాని.లాస్య 9వ తరగతి చదువుతుండగా 3 సార్లు జాతీయస్థాయి వాలీబాల్, బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. కంచర్ల హనీ 7వ తరగతి చదువుతూ బీచ్ వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. పి ఎమ్ శ్రీ స్కూల్ లో 5 ఐదు రకాల క్రీడా కోర్టులు, 52 మంది విద్యార్థులతో భారత్ స్కౌట్ అండ్ గైడ్ దళం, కిచెన్ గార్డెన్, ఐడి కార్డ్స్, విశాలమైన ఆట స్థలాలు, సురక్షితమైన మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించారు.

# వైసిపి నాయకులు డీఎస్సీ పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి...
# టిడిపి పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య...



గుంటూరు, పెన్ పవర్, జూన్, 02, కూటమి ప్రభుత్వంలోనే నిరుద్యోగులకు నిజమైన న్యాయం – ఈ వైసీపీ ఫేక్ ప్రచారాలను తిప్పికొడతాం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైకాపా నాయకులపై లక్ష్మయ్య మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే పెట్టి, 16,347 పోస్టులను రికార్డ్ స్థాయిలో కేవలం 148 రోజుల్లోనే ఎంతో పారదర్శకంగా (సీబీట్ విధానంలో) భర్తీ చేసిన ఘనత మా కూటమి ప్రభుత్వానిదనని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తే. నేడు కూటమి ప్రభుత్వం అభ్యర్థులకు 85% లోకల్ రిజర్వేషన్ కల్పిస్తూ, 154 సెంటర్లలో ఎంతో సులువుగా పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించింది. నేడు వారంతా ఆనందంగా విధులు నిర్వహిస్తున్నారు. అధికారంలోకి వస్తే ప్రభుత్వ 2,30,000 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఇస్తానని చెప్పి ఐదేళ్లు 'జీరో డీఎస్సీ' తో కాలయాపన చేసిన జగన్మోహన్ రెడ్డి.. నేడు కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులను వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టించి అవమానించిన చరిత్ర వైసీపీది అయితే, నేడు మా ప్రభుత్వం ఉపాధ్యాయులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ కోసం సింగపూర్ పంపి గౌరవిస్తోందని తెలియజేశారు. హామీల అమలులో కూటమి ప్రభుత్వం మార్క్. ఆరోజు అమ్మఒడి పేరుతో ఒకరు ఉంటే ఒకరు ఇద్దరు ఉంటే ఇద్దరికి ముగ్గురికి అమ్మ ఒడి ఇస్తామని కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి,ఇంట్లో ఒక్కరికే అరకొరగా ఇస్తే, నేడు కూటమి ప్రభుత్వంలో 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ?15,000 అందిస్తున్నాం. గతంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోతే, నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి సూచనతో, నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో 'డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్' ద్వారా ఇంటర్ విద్యార్థులకు సైతం పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరిస్తు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ఈ వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలను నిరూపించకపోతే, మీ ఫేక్ ప్రచారాలను యువత శక్తితో ప్రజాక్షేత్రంలో తిప్పికొడతాం లక్ష్మయ్య హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలోనూ కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామ న్నారు.గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ గారి నేతృత్వంలో నియోజకవర్గవ్యాప్తంగా పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వారు ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళు _న్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో యువతను మరింత బలోపేతం చేస్తున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# పోలీస్ అధికారులకు కూలింగ్ కళ్ళద్దాలు అందజేసిన ప్రత్తిపాటి.



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 2: చిలకలూరిపేట: పట్టణంలోని శ్రీ శంకర్ నేత్రాలయం వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పరిధిలోని రూరల్ మరియు టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వివిధ హోదాలలో ఉన్న పోలీస్ అధికారులకు ఉచితంగా కూలింగ్ కళ్ళద్దాలను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వేసవి కాలంలో పోలీస్ అధికారులు బయట ఎండలకు పని చేస్తూ ఉంటారు అలాంటి వారికి విలువైన కూలింగ్ కళ్ళద్దాలు ఉచితంగా అందించాలి అన్న ఆలోచన రావటం సంతోషకరమని వారిని అభినందించారు. వేసవిలో ఎండదెబ్బ తగలకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. అందరూ ప్రజా సేవలో తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర కంటి వైద్యులు నడమానూరి శివరామకృష్ణ (డి.వో.ఏ), పట్టణ, రూరల్ సీఐలు రమేష్, సుబ్బానాయుడు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

# నేడు వెల్లటూరులో తెలుగుదేశం పార్టీ సమావేశం--రాజశేఖర్



భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్ 02) భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు పోలింగ్ బూత్ ఇన్చార్జిల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లటూరు యూనిట్ ఇన్చార్జి కొల్లి రాజశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పోలింగ్ బూత్ ఇంచార్జి ల సమావేశం జరుగునని,కావున వెల్లటూరు యూనిట్ లోని 229,230,231,232,233 పోలింగ్ బూత్ లకు సంబంధించిన ఇంచార్జ్ లు,సహా ఇంచార్జ్ లు ఉదయం 10 గంటలకు వెల్లటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగ వెల్లటూరు యూనిట్ ఇంచార్జ్ కొల్లి రాజశేఖర్ తెలిపారు

# వత్తిడిని తగ్గించేలా సిలబస్ మార్పు చేయాలి.

భట్టిప్రోలు,పెన్ పవర్ (జూన్ 02) ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ప్రతినిధులు కలిసి,సాంఘిక శాస్త్ర సిలబస్ హేతుబద్ధీకరణకు సంబంధించి విద్యాశాఖ కమిషనర్ అన్సారీ కి వినతిపత్రంను మంగళవారం అందించినట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ తెలిపారు. మురళీమోహన్ మాట్లాడుతూ పదో తరగతి సాంఘిక శాస్త్రంలో 22 పాఠాలు ఉండగా సైన్స్‌లో కేవలం 13 పాఠాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. చరిత్ర, భూగోళ శాస్త్రం,ఆర్థిక శాస్త్రం,రాజకీయ శాస్త్రం వంటి నాలుగు విభిన్న విభాగాలను ఒకే ఉపాధ్యాయుడు బోధించాల్సి రావడం వల్ల అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రంలో పాఠాల సంఖ్య ఇతర సబ్జెక్టులతో పోలిస్తే అధికంగా ఉందని, ఇటీవల సిలబస్ మార్పుల తర్వాత 6, 7,8 తరగతుల్లో కూడా పాఠాల సంఖ్య పెరగడం ఉపాధ్యాయులు, విద్యార్థులపై మరింత ఒత్తిడిని సృష్టిస్తోందని వివరించారు. అధిక సిలబస్ కారణంగా లోతైన బోధన కంటే పాఠాలను పూర్తి చేయడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, పౌరస్పృహ, సామాజిక,అవగాహన పెంపొందించాలంటే పరిమితమైన, నాణ్యమైన సిలబస్ అవసరమని తెలిపారు. ఇతర సబ్జెక్టులకు అమలు చేసిన హేతుబద్ధీకరణ విధానాన్ని సాంఘిక శాస్త్రానికి కూడా వర్తింపజేసి,పాఠాల సంఖ్యను



తగ్గించి ప్రధాన అంశాలను మాత్రమే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఫోరం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్,ఫోరం ప్రతినిధులు వివరించిన సమస్యలను శ్రద్ధగా విని,అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్రం మురళీమోహన్ తెలిపారు. "సాంఘిక శాస్త్రానికి ప్రత్యేక ప్రాధాన్యం కాదు,ఇతర సబ్జెక్టులతో సమాన న్యాయం కావాలి. హేతుబద్ధీకరణలో సోషల్ స్టడీస్‌ను కూడా భాగస్వామ్యం చేయాలి" అని ఫోరం విజ్ఞప్తి చేసిందని గుర్రం మురళీమోహన్ తెలిపారు

# వేలూరు--జాలాది రహదారి పై గాయాలతో వ్యక్తి మృతి..

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 2: చిలకలూరిపేట : మండలంలోని వేలూరు గ్రామం నుంచి జాలాది వైపు వెళ్లే ప్రధాన రహదారిపై గాయాలతో ఒక వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. మృతుడు పసుమర్రు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ (46)గా పోలీసులు గుర్తించారు. స్థానిక గ్రామస్తులు రోడ్డు పక్కన మృతదేహాన్ని గుర్తించి వెంటనే చిలకలూరిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా, శరీరంపై పలుచోట్ల గాయాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాస్పద కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం, టింకరింగ్ పని చేసుకునే జాకీర్ హుస్సేన్ ఈ నెల 1వ తేదీ ఉదయం పనికి వెళ్లి రాత్రికి



ఇంటికి తిరిగి రాలేదు. కాగా మంగళవారం ఉదయం వేలూరు--జాలాది రహదారి పక్కన గాయాలతో మృతదేహంగా కనిపించాడు. తన భర్త మృతిపై అనుమానం ఉందని మృతుడి భార్య షేక్ సఫియా ఫిర్యాదు చేయడంతో చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జాకీర్ హుస్సేన్ మృతి వెనుక గల కారణాలు, ఇది ప్రమాదమా లేదా ఇతర కారణాల వల్ల జరిగిందా అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

# యువశక్తికి కొత్త నిర్వచనం... యూత్ టైం బ్యాంక్ జీజీహెచ్‌లో 73వ రోజు సేవలను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, జూన్, 02, విజయవాడ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)లో వినూత్నంగా అమలు చేస్తున్న యూత్ టైం బ్యాంక్ కార్యక్రమం యువత సేవాభావానికి కొత్త దిశను చూపుతోందని డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమం 73వ రోజు కొనసాగుతున్న సేవలను మంగళవారం ఆయన పరిశీలించారు. యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా దనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ విద్యార్థులు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు పాల్గొనగా వారు అందిస్తున్న సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోగులు, వారి సహాయకులకు మార్గదర్శనం చేయడం, అవసరమైన సమాచారం అందించడం, ఆసుపత్రిలో సేవలను సులభతరం చేయడంలో యువత చురుకుగా పాల్గొనడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యూత్ టైం బ్యాంక్ ద్వారా యువత తమ సమయాన్ని సమాజానికి అంకితం చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. విజయవాడలో ప్రతి సోమవారం కలెక్టరేట్ లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో బ్యాంకు సేవలు విస్తరించడం మైలురాయిగా తెలిపారు అదేవిధంగా ఇంద్రకీలాద్రిపై కూడా సేవలు విస్తరించాలంటూ యువజన సంక్షేమ శాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్, ఆర్ఎంవో తదితరులు పాల్గొన్నారు....

# దూపిశెట్టి వారి నూతన వస్త్ర వేడుకలు

## చిరంజీవి భోగ్యశ్రీని ఆశీర్వదించిన జనసేన యువ నాయకుడు మండలనేని చరణ్‌తేజ



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 2: చిలకలూరిపేట : స్థానిక పురుషోత్తమ పట్టణంలోని దూపిశెట్టి వారి గృహంలో నూతన వస్త్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ శుభకార్యంలో జనసేన పార్టీ యువ నాయకులు, ప్రధాత మండలనేని చరణ్‌తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా వెంకట కృష్ణారావు – నాగశివ పార్వతి దంపతుల కుమార్తె చిరంజీవి భోగ్యశ్రీని ఆయన చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ ప్రత్యేకంగా కలిసి, హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా దూపిశెట్టి కుటుంబ సభ్యులు చరణ్‌తేజకు ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన యువ నాయకుడి రాకతో సదరు కుటుంబంలోనూ, స్థానిక పరిసర ప్రాంతాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దూపిశెట్టి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం...ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 02, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి డి స్ స్ డీసీ ) సహకారంతో, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల, అమరావతి రోడ్‌లో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకు మొత్తం 742 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, ప్రాథమిక ఎంపికల్లో 365 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా ఉద్యోగ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో ఇంకుక్స్ ఏఐ ప్రైవేట్ లిమిటెడ్, క్లౌడ్ మెల్లో టెక్నాలజీస్ ఎల్ఎల్‌పి, మాల్టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బుక్ ఎక్స్‌పర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రైమారియా హెల్త్ కేర్, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, స్కిల్జా గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్ లిమిటెడ్ సహా 30కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. మొత్తం 1,100 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచగా, వివిధ విద్యార్హతలు కలిగిన యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారని చెప్పారు. హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇలాంటి ఉపాధి కార్యక్రమాలకు తమ కళాశాల ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల,టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ గంటా మౌళిక మాట్లాడుతూ.. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధి అధికారి అభినవ్



మాట్లాడుతూ...యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిరంతరం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోందని తెలిపారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ప్రతి నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాలను వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, డివిజన్ అధ్యక్షులు తెలగతోటి సుధీర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల, పార్లమెంట్ కార్యదర్శి గంట మౌనిక, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా ఉపాధి అధికారి అభినవ్, సీడాప్ జెడిఎం రాంబాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి పి. ఈశ్వర్‌రావు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మట్టి మాఫియా దెబ్బకు కొత్త రోడ్లు చిత్తు!

కృత్తివెన్ను, పెన్ పవర్ ప్రతినిధి, మే 2 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్ళల్లో నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ రోడ్ల నిర్మాణంలో లక్షల రూపాయలు వెచ్చించి నిధులు తీసుకువచ్చి నిర్మించిన రోడ్లు అక్రమ చెరువుల తవ్వకాల పేరుతో నూతన రోడ్లను ధ్వంసం చేస్తూ అక్రమ మట్టి రవాణా చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మ కుండిపోతున్నారన్న విమర్శలు గ్రామంలో వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకెళితే... కృత్తివెన్ను మండలం మునిపెడ, నీలిపూడి,పీతలావ,లతో పాటు పలు గ్రామాల్లో అక్రమ చెరువుల తవ్వకాలు మరియు అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు మాత్రం మౌనవహించడంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారులపై రోజూ వందల టన్నుల మట్టి రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లు దెబ్బతింటున్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు స్థానికులు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మట్టి మాఫియా మరింత రెచ్చిపోతోందని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై



సంబంధిత మండల తహసిల్దార్ రామ్ నాయక్ ను వివరణ కోరగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని వాటిని వెంటనే నిలుపుదల చేసి జరిమానా విధిస్తామని వివరణ ఇచ్చారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు పర్యటన ఏర్పాట్లు... నగర కమిషనర్ మయూర్ అశోక్.





గుంటూరు,పెన్ పవర్,జూన్,02, జూన్ 3న పివియస్ లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వర్యులు రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 3, బుధవారం పివియస్ లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి గుంటూరు రానున్న సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించి, సదరు ప్రాంతాలలో పారిశుధ్యం పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగు సమయంలో సమీప గ్రామాల ప్రజలు వారి పశువులు రోడ్లపైకి వదలకుండా చర్యలు తీసుకువాలన్నారు. సి.యం భద్రత పరంగా తీసుకోవాల్సిన అంశాల పై పోలీస్ శాఖ వారి సూచనల ప్రకారం చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సభాప్రాంగణం వద్ద పారిశుధ్య పనుల పై అధికారులు ద్రుష్టి సారించాలని, సదరు ప్రాంతంలో పారిశుధ్య పరంగా ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యాదికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు కలిసి సియం గుంటూరు పర్యటనలో ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరు పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, యం.హెచ్.ఓ డాక్టర్ సురేష్, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ గుంటూరు పరిపాలనా అధికారుల సమీక్ష సమావేశం...జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా..

గుంటూరు, పెన్ పవర్, జూన్, 02, జిల్లా పరిషత్ గుంటూరులో సీఈఓ జ్యోతి బసు , డిప్యూటీ సీఈఓ సి హెచ్ కృష్ణ అధ్యక్షతన పరిపాలనా అధికారుల (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ ) సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాల పరిపాలనా వ్యవహారాలు, పెండింగ్ అంశాలు, ఆడిట్ అభ్యంతరాలు మరియు కోర్టు కేసులపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మండల పరిషత్‌లకు చెందిన అనేక పరిపాలనా గ్రాంట్లు, నిధులకు సంబంధించిన జమా ఖర్చుల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే పరిహానా (రికవరీ ) నివేదికలు, వార్షిక నివేదికలు, ఆడిట్ అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్‌లలో గతంలో పెండింగ్‌లో ఉన్న లోకల్ ఫండ్ మరియు ఏ జి ఆడిట్ అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండల పరిషత్‌లలో కొనసాగుతున్న కోర్టు కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, ప్రస్తుత పరిస్థితిని రింగ్ ఫైళ్ల రూపంలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లా ప్రజా పరిషత్‌కు సంబంధించిన ఆస్తుల వివరాలు, వాటి సంరక్షణ, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ ప్రతి అధికారికి ముఖ్య బాధ్యత అని స్పష్టం



చేశారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి ఈ ఓ ) మాట్లాడుతూ, పరిపాలనా అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, పెండింగ్ అంశాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని రికార్డులను నిర్వహించి, పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ పరిధిలోని వివిధ అంశాలపై వివరాలను సమర్పించగా, వాటిపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేశారు. జిల్లా పరిషత్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇలాంటి సమీక్ష సమావేశాలు ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ క్రిస్టినా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లా పరిషత్ ప్రతిష్ఠను మరింత పెంచాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# రాపాక, ఆమంచి దారెటు...

**రాజమండ్రి, జూన్ 2, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పార్టీలు మారడం కొత్త విషయం కాదు. పరిస్థితులకు అనుగుణంగా నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటూ ఉంటారు. అయితే కొందరు నేతల విషయంలో ప్రస్తుతం వారు ఏ పార్టీలో ఉన్నారనే సందేహమే రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నాయకుల రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రాజోలు నియోజకవర్గానికి చెందిన రాపాక వరప్రసాద్ రాజకీయ ప్రస్థానం గత కొన్నేళ్లుగా అనేక మలుపులు తిరిగింది. 2019 ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసి విజయం సాధించిన ఏకైక అభ్యర్థిగా ఆయన గుర్తింపు పొందారు. ఆ ఎన్నికల్లో జనసేనకు పెద్దగా విజయాలు రాకపోయినా, రాపాక మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితులు మారడంతో ఆయన వైసీపీ కి దగ్గరయ్యారు.కాలక్రమేణా వైసీపీతో ఆయన అనుబంధం మరింత బలపడింది. గత ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆయనకు పార్లమెంట్ టికెట్ కూడా ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమిప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆయనకు ఆశించిన ఫలితం దక్కలేదు.

ఎన్నికల తర్వాత వైసీపీ కూడా అధికారాన్ని కోల్పోవడంతో రాపాక రాజకీయ వైఖరిపై మళ్లీ చర్చ మొదలైంది.కొంతకాలంగా ఆయన తిరిగి జనసేనలో చేరే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపించింది. ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పార్టీని వదిలి వెళ్లిన నాయకుల పునరాగమనంపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే రాపాక పేరు నేరుగా ప్రస్తావించకపోయినా, ఒకసారి పార్టీని వీడిన వారిని తిరిగి చేర్చుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ప్రస్తుతం రాపాక వైసీపీకి దూరంగా ఉంటున్నప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారనే ఆసక్తి కొనసాగుతోంది.ఇక చీరాల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా ఉంది. ఒకప్పుడు వైసీపీలో కీలక నేతగా ఉన్న ఆయన, తరువాత కాంగ్రెస్ లో చేరి గత ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన రాజకీయ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి.

కాంగ్రెస్ కార్యక్రమాల్లో కూడా పెద్దగా కనిపించకపోవడంతో ఆయన భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. తిరిగి వైసీపీలో చేరే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఆమంచి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఆయన తదుపరి అడుగు ఏమిటన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర అంశంగా మారింది. రాబోయే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో ఈ ఇద్దరు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును ఎలా మలుచుకుంటారన్నది చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం వారు ఏ రాజకీయ శిబిరానికి పూర్తిగా దగ్గరగా ఉన్నారో స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వాస్తవాలకు దూరంగా నివేదికలు

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు ఇస్తున్న క్షేత్ర స్థాయి నివేదికలపై పార్టీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై వాస్తవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఉంచడం లేదు. చంద్రబాబు జిల్లా పర్యటనల్లోనూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిపే జిల్లా కలెక్టర్ సమావేశంలోనూ నిజాలను దాచిపెట్టి ఆల్ ఫీల్ గుడ్ అంటూ చెబుతుండటంతో దానిని ఆయన నమ్మేస్తున్నారంటున్నారు. గ్రౌండ్ లెవెల్లో ప్రజలు కూటమి సర్కార్ పట్ల తెలియజేస్తున్న అభిప్రాయాన్ని మాత్రం దాచి పెడుతున్నారు.చంద్రబాబు అయినా, జగన్ అయినా అధికారులపై ఆధారపడక తప్పదు. ఐఏఎస్, ఐపీఎస్ లు పాలనపరంగా కీలకం కావడంతో వారిపై ఆధారపడాల్సి ఉంటుంది. అయితే అదే సమయంలో వాస్తవ విషయాలను, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయాలను ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలి. ఎమ్మెల్యేల పనితీరును కూడా పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది నుంచి అడిగి తెలుసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. కొందరు సీనియర్ ఎమ్మెల్యేలు టీడీపీలో ఇప్పటికీ ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ధూళిపాళ్ల నరేంద్ర, కళా వెంకట్రావు వంటి వారితో ముఖాముఖి సమావేశమైతే వారు అసలు విషయాలను చెబుతారంటున్నారు.మరొకవైపు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తాము క్యాడర్ కు అండగా ఉంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో వారి నుంచి ఎలాంటి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం లేదు. దీనివల్ల చంద్రబాబుకు తప్పుడు నివేదికలు అందుతున్నాయని సీనియర్ నేతలే వాపోతున్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో తలమునకలై ఉండవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి వేగంగా తీసుకెళుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అంత బాగా లేదని, సంక్షేమ పథకాలు కొందరు అర్హులకు కూడా అందకపోవడాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు తన పాలనలో ఏం జరుగుతుందన్న విషయాన్ని నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

## నాగబాబా... లింగమనేని

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వచ్చేసింది. నాలుగు స్థానాలకు ఎన్నిక జరగబోతుంది. ఇవన్నీ కూటమి పార్టీలకు దక్కబోతున్నాయ్. ఐతే పొత్తులో భాగంగా వీటిలో ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో ఇప్పుడు ఆసక్తికర చర్చ మొదలైంది. జనసేన తరఫున మొదటిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టబోయేది ఎవరు.. అవకాశం ఎవరికి దక్కబోతోందనే చర్చ పార్టీలో జరుగుతోంది. జనసేనకు ఇది మొట్టమొదటి స్థానం కావడంతో.. పెద్దల సభకు పవన్ ఎవరిని పంపిస్తారు.. ఎలాంటి సమీకరణాలు లెక్కలోకి తీసుకుంటారనే ఆసక్తి పార్టీ వర్గాలతో పాటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికర చర్చ కనిపిస్తోంది.రాజ్యసభ స్థానం విషయంలో పవన్ కల్యాణ్ భారీగా కసరత్తు చేస్తున్నారు. ఇక అటు ఈ ఒక్క స్థానం కోసం ఆశావహులు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇక అటు రేసులో కొందరి పేర్లు కీలకంగా వినిపిస్తున్నాయ్. ఆ లిస్టులో మొదటిగా వినిపిస్తున్న పేరు.. లింగమనేని రమేష్. పవన్‌తో పాటు చంద్రబాబు, నాదెండ్ల మనోహర్‌కు ఆయన అత్యంత సన్నిహితులు. పైగా కష్టకాలంలో పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలిచారు. ఇవి లింగమనేని రమేష్‌కు కలిసి వచ్చే అంశాలు. జనసేనకు రాజ్యసభ అవకాశం ఎప్పుడు వచ్చినా.. లింగమనేని రమేష్‌కి ఇస్తారనే పార్టీలో దాదాపు అందరూ ఫిక్స్ అయిపోయిన పరిస్థితి. ఇక ఆయన కూడా చాలాకాలంగా ఈ అవకాశం కోసమే ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. పవన్ కూడా లింగమనేనికే దాదాపు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఇక అటు లింగమనేనితో పాటు.. మరికొందరు కూడా రాజ్యసభ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఇందులో ప్రధానంగా నాగబాబు పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న ఆయన.. ఎంపీగా వెళ్లాలని ఎప్పటినుంచో అనుకుంటున్నారు. గతంలో రాజ్యసభ స్థానాల ఎంపిక విషయంలో నాగబాబు పేరు వచ్చినా అది టీడీపీకి కేటాయించారు. దీంతో ఆయన ఎమ్మెల్సీగా సరిపెట్టుకున్నారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం త్యాగం చేయడం.. మంత్రి పదవి కూడా రాకపోవడంతో.. రాజ్యసభకు వెళ్లాలన్న కోరిక అయినా తీర్చుకోవాలని నాగబాబు అనుకుంటున్నారట. ఆయనకు కానీ రాజ్యసభ స్థానం దక్కితే.. నాగబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని బాలినేనికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయ్. నిజానికి బాలినేని కూడా చాలాకాలంగా ఎమ్మెల్సీ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. నాగబాబును రాజ్యసభ పంపిస్తే ఇద్దరికీ అవకాశం ఇచ్చినట్లు అవుతుందనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.ఈ ఇద్దరితో పాటు.. మరికొందరు పారిశ్రామికవేత్తలు, పార్టీలోనే ఉన్న సీనియర్ నిర్మాత ఎ.వీ రత్నం కూడా రాజ్యసభ స్థానం కోసం పవన్ దగ్గర ప్రయత్నాలు చేస్తున్నారట. ఐతే పవన్ మాత్రం.. పార్టీకి చాలా కాలంగా అండదండలు అందిస్తున్న లింగమనేని వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన పేరే ఫైనల్ అవుతుందా.. ట్విస్టులు కనిపిస్తాయా.. రాజకీయ సమీకరణాలు మారతాయా అనేది చూడాలి.

## గోదావరి జిల్లాలో ఇల్లీగల్ దందా

**కాకినాడ, జూన్ 2, పెన్ పవర్:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇల్లీగల్ దందా ఊపందుకుంటోందని చెప్పుకుంటున్నారు. కొందరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు బాగా కావాల్సిన వాళ్ళే దగ్గరుండి మరీ వాటిని నడిపిస్తున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. రాజకీయ అండతో కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే పేకాట శిబిరాలు నాన్ స్టాప్‌గా నడుస్తున్నాయన్నది లోకల్ టాక్. జూదానికి బానిసలైన వాళ్ళు ఇందులో పడి ఇల్లు ఒళ్లు గుల్ల చేసుకుంటుంటే... ఈ అక్రమాలకు అండగా ఉన్నవాళ్ళు మాత్రం కోట్లు గడిస్తున్నారన్న మాటలు గట్టిగానే వినిపిస్తున్నాయి జిల్లాలో. కొన్ని నియోజకవర్గాల్లో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, అధికార పార్టీకి చెందిన కొద్దిమంది కీలక నేతలు, ప్రజాప్రతినిధుల ముఖ్య అనుచరులే వాటిని నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలు ప్రస్తుతం పేకాట రాయుళ్లకు సేఫ్ జోన్‌గా మారిపోయాయని అంటున్నారు. స్థానికంగా ఉండే రాజకీయ అండ కారణంగా... పోలీసులు కూడా చూసీచూడనట్టు వదిలేస్తున్నారని, ఒకవేళ రైడ్ అయినా.... ముందస్తు సమాచారం లీకై తప్పించుకోవచ్చన్న నమ్మకంతో ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున పేకాట ఆడేవారు ఇక్కడికి తరలివస్తున్నారట. కొన్ని శిబిరాల్లో రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. శిబిరం స్థాయిని బట్టి నిర్వాహకులకు కూడా రోజుకు పది వేల రూపాయల దాకా ఆదాయం వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. శిబిరం పెద్దదైతే.... ఈ మొత్తం మరింత పెరుగుతోందట. ఇక్కడే పోలీసుల పాత్ర మీద కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. అసలేమీ పట్టించుకోవడం లేదని ఎవరైనా వేలెత్తి చూపకుండా పోలీసులు కర్ర విరక్కుండా, పాము చావకుండా అన్నట్టు వ్యవహరిస్తున్నారట. అప్పుడప్పుడు పేకాట శిబిరాలపై దాడులు నిర్వహిస్తూ... నామ మాత్రపు కేసులు బుక్ చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి.ముందస్తు లీక్‌లతో పోలీసులు వెళ్ళే టైంకి ముఖ్యమైన వాళ్ళు ఎవ్వరూ ఉండరట. పని జరిగినట్టు కనిపిస్తుంది, అలాగని ఎవ్వరూ ఇరుక్కోరు. ఆ తూతూ మంత్రపు దాడులు కూడా చిన్న చిన్న శిబిరాల మీదేగానీ... పెద్దవాళ్ళ జోలికి అస్సలు పోరన్న విమర్శలున్నాయి. శిబిరాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యల గురించి మాత్రం లోకల్ పోలీసులు అస్సలు ఆలోచించబోరని కూడా అంటున్నారు కొందరు. పైగా.... కొన్ని ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో పెద్ద నాయకుల అనుచరులు నిర్వహించే శిబిరాల జోలికి పోలీసులు వెళ్లరన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే... వీటికి సంబంధించి అధికారికంగా ఎక్కడా ఏ చిన్న ఆధారం దొరక్కుండా జాగ్రత్త పడుతుంటారు. ఇటీవల రావులపాలెం ఘటనతో మళ్లీ పేకాట క్లబ్బుల వ్యవహారంపై చర్చలు మొదలయ్యాయి. రావులపాలెం మండలం దేవరపల్లి శివారులో పోలీసులు నిర్వహించిన దాడి స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో కొందరు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసులు పెట్టారు. అయితే ఆ స్థలం అధికార పార్టీకి చెందిన కీలక నేత అనుచరుడిదేనన్న ప్రచారం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది.

# డీఎస్సీ వార్ - వైసీపీ వర్సెస్ లోకేష్..

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ-2025 నియామకాల చుట్టూ ఇప్పుడు రాజకీయ యుద్ధం ముదిరింది. వైఎస్సార్‌సీపీ ఈ ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తుండగా, ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ ఎదురుదాడికి దిగారు. అయితే ఎదురుదాడి కాదని వైసీపీ చేస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. ఏపీలో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ ఒక మెగా స్కామ్ అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ, మెరిట్ జాబితాలో అక్రమాలు, స్పోర్ట్స్ కోటా కింద పోస్టుల విక్రయం వంటివి జరిగాయని ఆయన వాదిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీఈఆర్టీ లో పనిచేసిన ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి స్టేట్ టాపర్‌గా రావడం వెనుక లోతైన కుట్ర ఉందని, దీనిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.వైసీపీ ఆరోపణలను ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్‌కు, తమను విమర్శించే నైతిక హక్కు లేదని లోకేష్ మండిపడ్డారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో ప్రశ్నపత్రం లీకేజీ అనేది సాంకేతికంగా అసాధ్యమని విద్యాశాఖ వివరణ ఇచ్చింది. సుమారు 16,347 పోస్టులను కేవలం 148 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని, నియామక ప్రక్రియపై న్యాయస్థానాలు కూడా క్లీన్ చిట్ ఇచ్చాయని మంత్రి గుర్తు చేశారు. వైసీపీ కోరుతున్నట్లుగా సీబీఐ విచారణ జరిపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనట్లు తెలుస్తోంది. పైగా, ప్రభుత్వంపై బురద చల్లేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామని విద్యాశాఖ హెచ్చరించింది. అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, మెరిట్ జాబితాలను ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంచామని అధికారులు స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ , మీడియా సంస్థలకు డెఫమేషన్ నోటీసులు ఇస్తామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.ఈ వివాదం ఇప్పుడు నిరుద్యోగ యువతలో చర్చకు దారితీస్తోంది. వైసీపీ తన ఆరోపణల ద్వారా ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని చూస్తుంటే, లోకేష్ మాత్రం జాబ్ క్యాలెండర్ అమలు ద్వారా యువతకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క అక్రమం జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం అని లోకేష్ సవాల్ విసరడం ద్వారా ప్రభుత్వం తన పారదర్శకతపై నమ్మకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. చివరగా చెప్పాలంటే, వైసీపీ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమించాలని చూస్తుంటే.. ప్రభుత్వం మాత్రం రికార్డు స్థాయి సమయంలో నియామకాలు పూర్తి చేశామనే అంశాన్ని తన విజయంగా చెప్పుకుంటోంది. విచారణ సంగతి ఎలా ఉన్నా, ఈ డీఎస్సీ వార్ మాత్రం ఇరు పార్టీల మధ్య యుద్ధాన్ని మరింత వేడెక్కించింది.






**వైసీపీ బిగ్ ప్లాన్**

వస్తే కొండ.. పోతే ఈక.. అన్నట్టు ఆలోచనతో ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మెగా డీఎస్సీ 2025 పై భారీగానే ప్లాన్ చేసింది ఆ పార్టీ. ఏడాది తరువాత అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపణలు చేస్తోంది. కేవలం ఆరోపణలకు మాత్రమే పరిమితం అవుతోంది. ఎక్కడ న్యాయపోరాటం చేయడం లేదు. దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా స్కెచ్ అర్థం అవుతోంది. కేవలం రాష్ట్రంలో లక్షలాది ఓట్లను టార్గెట్ చేసుకునే ఈ కొత్త ప్రచారానికి తెర తీసింది. పోతే వేల ఓట్లు.. వస్తే లక్షల కోట్లు అన్నట్టు ఆలోచన చేసింది. గట్టిగానే ప్రణాళిక వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. సాక్షి మీడియాలో వ్యతిరేక కథనాలు వడ్డిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. కనీసం అటువంటి ఆలోచన చేయలేదు. అధికారంలోకి వస్తే ఏటా మెగా డీఎస్సీ ప్రకటిస్తామని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చారు జగన్. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ శిక్షణ పొందిన లక్షలాదిమంది ఆశగా ఎదురు చూశారు. కానీ వారికి అవకాశం ఇవ్వలేదు జగన్. 2024 ఎన్నికలకు నెల రోజుల ముందు 6100 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో డీఎస్సీ రద్దయింది. దీంతో లక్షలాదిమందికి ఎదురుచూపులు మిగిలిపోయాయికూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేశారు సీఎం చంద్రబాబు. నారా లోకేష్ నేతృత్వంలో డీఎస్సీ నియామక ప్రక్రియ గడువులోగా పూర్తి చేయగలిగారు. గత ఏడాది ఉపాధ్యాయులను నియమించారు. అయితే కూటమికి అదో ప్లస్ పాయింట్ గా మారింది. ఉపాధ్యాయ వర్గాల్లో కూడా సంతృప్తి కనిపిస్తోంది. అయితే ఇది అంత మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రుచించలేదు. అందుకే కొత్త ప్రణాళిక వేసింది. డీఎస్సీలో అక్రమాలు జరిగాయి అంటూ జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడం ప్రారంభించారు. ఏదైనా నియామక ప్రక్రియ పై ఆరోపణలు వస్తే వెంటనే కోర్టుకు వెళ్లాలి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలా చేయలేదు. ఎందుకంటే డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు. ఆ విషయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేయడం కంటే దీనిని రాజకీయం చేయడానికి ఎక్కువగా వాడుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.దాదాపు ఆరు లక్షల మంది డివిఎస్సీ పరీక్ష రాశారు. అందులో 16 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. కానీ అభ్యర్థుల్లో ఒక రకమైన గందరగోళం సృష్టించాలన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన. పోతే 16,000 ఓట్లు.. వస్తే లక్షల ఓట్లు అన్నది ఆ పార్టీ ఆలోచన. ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగానికైనా రిజర్వేషన్లు అమలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. కుల రిజర్వేషన్లతో పాటు దివ్యాంగులకు కొన్ని పోస్టులు కేటాయించాలి. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా అలానే చేసింది. నిన్ననే విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. సుదీర్ఘ వివరణ ఇచ్చారు. సాక్షి మీడియాలో డీఎస్సీ అక్రమాలంటూ వచ్చిన కేస్ స్టడీ పై కూడా స్పష్టతనిచ్చారు. అయితే ఇదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలియనిది కాదు. డీఎస్సీ పై బురద జల్లి ప్రభుత్వానికి క్రెడిట్ రాకుండా చేయాలి. డీఎస్సీలో ఉద్యోగం రాని వారికి అనుమానం పెంచి వారిని తమ వైపునకు తిప్పుకోవాలి. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా ఇందులో.

# సేనా గళంతో ప్లాన్

**ఒంగోలు, జూన్ 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యువతను రాజకీయాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త తరం ఆలోచనలకు ప్రాధాన్యం కల్పించేందుకు “సేనా గళం” పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. యువత ఆశయాలు, సామాజిక బాధ్యతలు, దేశాభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేదికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్-జీ తరం ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, రాజకీయాల్లో కూడా యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈ కొత్త కమిటీ ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని, రాజ్యాంగ విలువల పరిరక్షణతో పాటు బాధ్యతాయుత రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.నియోజకవర్గాల వారీగా సేనా గళం కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు యువతకు ఈ కమిటీల్లో ఎక్కువ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం కూడా ఈ కమిటీల ప్రధాన బాధ్యతగా ఉండనుంది.ఈ వేదికలో సభ్యత్వం పొందే వారికి కులం, మతం, ప్రాంతం వంటి అంశాలతో సంబంధం ఉండదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపన, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. విద్యావంతులు మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు రావాలనుకునే ప్రతి యువకుడికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.రాజకీయాల్లో కులపరమైన విభజనలు పెరుగుతున్నాయని, అనేక సందర్భాల్లో వ్యక్తిగత తప్పులను కూడా కులాల పేరుతో సమర్థించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ఇలాంటి ధోరణులకు యువత వ్యతిరేకంగా నిలుస్తోందని, అదే భావజాలాన్ని సేనా గళం ప్రతిబింబిస్తుందని చెప్పారు. వ్యక్తుల చర్యలకు సమాజాన్ని బాధ్యులను చేయడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు.పాత రాజకీయ సంస్కృతులకు భిన్నంగా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆలోచన కలిగిన వారికి జనసేనలో ప్రత్యేక స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యుదయ భావాలు, దేశభక్తి, సామాజిక చైతన్యం కలిగిన యువతను ఈ కార్యక్రమం ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావాలనేది పార్టీ లక్ష్యమని వివరించారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం, యువత సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించడం వంటి బాధ్యతలను సేనా గళం కమిటీలు నిర్వర్తించనున్నాయి. యువత ఆకాంక్షలు, ఆశయాలు, అభిప్రాయాలకు ప్రతినిధిగా ఈ వేదిక పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. దీంతో జనసేన పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో యువతకు మరింత కీలక స్థానం దక్కనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**పవన్ తన మార్క్ ను చూపించేందుకు రెడీ**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రూటు మార్చినట్లు కనిపిస్తుంది. కొంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రెండేళ్లు పదవీ కాలం పూర్తి కావడంతో ఆయనకు పాలనపై కొంత వరకూ పట్టు సంపాదించారు. భవిష్యత్ లో ఏదైనా సమస్య ఎదురైతే కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా రాజకీయంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే నేరుగా రంగంలోకి దిగి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం కాకుండా, పనుల్లో ఆలస్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా రాజమండ్రి పర్యటనతో పవన్ కల్యాణ్ కూటమి పార్టీ నేతలకు పవన్ కల్యాణ్ ఈ రకమైన సంకేతాలను బలంగానే పంపగలిగారు. గోదావరి పుష్కరాలు 2027లో జరగనున్నాయి. 2027 జూన్ నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కొన్ని
మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసింది. పుష్కర ఘాట్ల నిర్మాణంతో పాటు భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు, రహదారి మరమ్మతులు వంటివి చేయాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం లైట్ గా తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం పనులు వేగంగా జరుగుతున్నాయని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గ్రౌండ్ లెవెల్లో పనుల పురోగతి ఆశించినంతగా లేదని పవన్ కల్యాణ్ గుర్తించారు.

# 15 ఏళ్ల క్రికెట్ సంచలనం.. వైభవ్ సక్సెస్ సీక్రెట్‌పై ఐఐఎం ఇండోర్ ప్రత్యేక అధ్యయనం!

**15 ఏళ్ల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై ఐఐఎం ఇండోర్ కేస్ స్టడీ**

**'వైభవ్ మోడల్' పేరుతో అతని విజయం వెనుక కారణాలపై పరిశోధన**

**యువతలో ప్రతిభను గుర్తించి, ఒత్తిడిని అధిగమించడంపై అధ్యయనం**

**క్రీడలు, సైకాలజీ, మేనేజ్‌మెంట్ నిపుణులతో దేశంలోనే తొలి మల్టీడిసిప్లినరీ స్టడీ**



కేవలం 15 ఏళ్ల వయసులోనే క్రికెట్ ప్రపంచాన్ని తన అసాధారణ ప్రతిభతో ఆశ్చర్యపరిచిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థ దృష్టిని ఆకర్షించాడు. అతని మానసిక దృఢత్వం, చిన్న వయసులోనే సాధించిన అద్భుత విజయాల వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఇండోర్ ముందుకొచ్చింది. 'వైభవ్ మోడల్' పేరుతో అతనిపై ఒక ప్రత్యేక కేస్ స్టడీని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. క్రీడలు, మనస్తత్వ శాస్త్రం (సైకాలజీ), మేనేజ్‌మెంట్ రంగాల నిపుణులతో కలిసి చేస్తున్న ఈ పరిశోధన, దేశంలోనే మొట్టమొదటి మల్టీడిసిప్లినరీ స్టడీ కావడం విశేషం.

**సూపర్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ**

ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ యువ ఓపెనర్, తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాడు. కేవలం 16 ఇన్నింగ్స్‌లలో 48.50 సగటు, 237.30 అనే అసాధారణ స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించాడు. ఈ క్రమంలోనే టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. అంతేగాక ఒకే సీజన్‌లో ఏకంగా 72 సిక్సర్లు బాది, 14 ఏళ్లుగా క్రిస్ గేల్ పేరిట ఉన్న 59 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ప్రదర్శనకు గాను 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్', 'సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్' అవార్డులను సైతం గెలుచుకున్నాడు.

**అధ్యయనం ఉద్దేశం ఏమిటి?**

ఐఐఎం ఇండోర్ డైరెక్టర్ హిమాన్షు రాయ్ ఈ కేస్ స్టడీ వివరాలను వెల్లడించారు. "చిన్న వయసులోనే ఇంతటి నైపుణ్యం, ఒత్తిడిని తట్టుకునే మానసిక స్థైర్యం ఎలా సాధ్యమైంది? అనే అంశాలను లోతుగా పరిశీలిస్తాం. ఈ అధ్యయనం కేవలం వైభవ్ క్రికెట్ విజయాలకే పరిమితం కాదు. అతని ఎదుగుదలకు దోహదపడిన సామాజిక, మానసిక, కుటుంబ, సంస్థాగత కారణాలను కూడా విశ్లేషిస్తాం" అని ఆయన వివరించారు. "ప్రతిభ అనేది దేవుడిచ్చిన వరం కావచ్చు. కానీ, దీర్ఘకాలిక విజయం అనేది కఠోర శ్రమ, కుటుంబ మద్దతు, అంకితభావం, మార్గదర్శకుల సూచనలు, బలమైన విలువలపై ఆధారపడి ఉంటుంది. ఈ అంశాలన్నింటినీ మా అధ్యయనంలో పొందుపరుస్తాం" అని రాయ్ తెలిపారు.

ఈ పరిశోధన ద్వారా వెలువడే ఫలితాలు భవిష్యత్ మేనేజర్లు, విధాన రూపకర్తలకు ఎంతో ఉపయోగపడతాయని ఐఐఎం ఫ్యాకల్టీ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అసాధారణ ప్రతిభావంతులు ఎలా అభివృద్ధి చెందుతారు, తీవ్రమైన ఒత్తిడిలో ఎలా రాణిస్తారనే విషయాలపై స్పష్టత వస్తుందని వారు చెబుతున్నారు. అదే సమయంలో చిన్న వయసులోనే వచ్చే కీర్తి, సోషల్ మీడియా ప్రభావం, అధిక అంచనాల వంటి సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నారనేది కూడా ఈ అధ్యయనంలో పరిశీలించనున్నారు. ఈ 'వైభవ్ మోడల్' ద్వారా ఇతర యువ ప్రతిభావంతులు కూడా తమ విజయాన్ని సుస్థిరం చేసుకునేలా ఒక మార్గాన్ని చూపడంతో పాటు కార్పొరేట్ ప్రపంచంలో టాలెంట్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైన పాఠాలను అందించడమే తమ లక్ష్యమని హిమాన్షు రాయ్ స్పష్టం చేశారు.

# క్రికెట్ చరిత్రలో తొలిసారి.. భారత్‌లో భారత్‌కే ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం!

**సెప్టెంబర్‌లో ఢిల్లీ వేదికగా మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్**

**భారత గడ్డనే 'హోమ్ గ్రౌండ్'గా వాడుకోనున్న ఆఫ్ఘనిస్థాన్**

**బీసీసీఐ, ఏసీబీల మధ్య బలమైన సంబంధాలకు ఇది నిదర్శనం**

**ఈ నెలలో టెస్టు, వన్డే సిరీస్ కోసం ఆఫ్ఘన్ జట్టు భారత పర్యటన**



క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన, ఆసక్తికరమైన ఘట్టానికి రంగం సిద్ధమవుతోంది. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారిగా టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అయితే విశేషం ఏమిటంటే.. ఈ చారిత్రక 'హోమ్' సిరీస్‌కు వేదికగా నిలవబోయేది కూడా భారత దేశమే. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.

బీసీసీఐ, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) మధ్య ఉన్న బలమైన స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ఈ సిరీస్ సాధ్యమవుతోంది. రిటర్న్ టూర్‌లో భాగంగా ఈ సిరీస్‌ను నిర్వహించాలని ఏసీబీ చేసిన ప్రతిపాదనకు బీసీసీఐ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇరు బోర్డుల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరిందని, లాంఛనాలు పూర్తయిన తర్వాత అధికారిక ప్రకటన వెలువడుతుందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఐర్లాండ్, శ్రీలంక, జింబాబ్వే వంటి బోర్డులకు ఆర్థికంగా, క్రీడాపరంగా అండగా నిలిచేందుకు బీసీసీఐ గతంలోనూ ఇటువంటి సిరీస్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ కోసం వేదికను ఖరారు చేసేందుకు బీసీసీఐయే చొరవ తీసుకుని ఏసీబీ, ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) మధ్య చర్చలు జరిపింది. సెప్టెంబర్ 13, 16, 19 తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈ సిరీస్ కోసం డీడీసీఏ తమ స్థానిక ఢిల్లీ ప్రీమియర్ లీగ్ టీ20 షెడ్యూల్‌ను కూడా సర్దుబాటు చేస్తోంది. స్వదేశంలో రాజకీయ అస్థిరత, భద్రతా కారణాల వల్ల ఆఫ్ఘనిస్థాన్ గత దశాబ్ద కాలంగా తమ అంతర్జాతీయ 'హోమ్' మ్యాచ్‌లను భారత్, యూఏఈలలో ఆడుతోంది. గతంలో 2017లో ఐర్లాండ్‌తో గ్రేటర్ నోయిడాలో, 2018లో బంగ్లాదేశ్‌తో డెహ్రాడూన్‌లో సిరీస్‌లు ఆడింది.

**జూన్‌లో మరో పర్యటన**

ఇదిలా ఉంటే.. ఈ టీ20 సిరీస్ కంటే ముందే ఆఫ్ఘన్ జట్టు మరో సుదీర్ఘ పర్యటన కోసం భారత్‌కు రానుంది. జూన్ 6 నుంచి 20 మధ్య ఒక టెస్టు మ్యాచ్, మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ రెండు ఫార్మాట్లలోనూ హష్మతుల్లా షాహిదీ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. జూన్ 6న న్యూ చండీగఢ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుండగా.. జూన్ 14, 17, 20 తేదీల్లో ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా మూడు వన్డేలు జరగనున్నాయి.



స్రవంతి చోకరపు పాస్టెల్ చీరలో గ్రేస్ ప్రసరిస్తుంది

# స్విమ్ సూట్ లో మిల్కీ బ్యూటీ అందాలు!



మిల్కీ బ్యూటీగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న తమన్నా ఒకవైపు హీరోయిన్ గా నటిస్తూనే.. మరొకవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్ కోసం పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు కొన్ని లగ్జరీ బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఈమె.. ఇటీవల ఫైన్ జువెలరీ అనే లగ్జరీ బ్రాండ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. రోజూ వారీ వాడకాల కోసం సింపుల్ డిజైన్స్ తో జ్యూవెలరీని రూపొందిస్తోంది. అద్భుతమైన ఆధునిక శైలిలో సౌకర్యవంతంగా ఉండే స్టైలిష్ ఆభరణాలను రూపొందిస్తూ..14, 18 క్యారెట్స్ విలువైన బంగారంతో డిజైన్ చేసిన ఆభరణాలను తన సంస్థ ద్వారా విక్రయిస్తోంది. రత్నాలు , ఆభరణాలను కూడా ఈ బ్రాండ్ ద్వారా అందిస్తోంది. ఇకపోతే తమన్నా తన లగ్జరీ బ్రాండ్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఆభరణాలు సుమారుగా రూ.90 వేల ధరతో ప్రారంభమై రూ.11 లక్షల వరకు విలువైన ఆభరణాలను తన సంస్థ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇకపోతే తన బ్రాండ్ జువెలరీని ఆమె సొంతంగా ప్రమోట్ చేస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తున్న విషయం తెలిసిందే.. నిత్యం ఎప్పటికప్పుడు ఫింగర్ రింగ్స్, ఇయర్ రింగ్స్ , బ్యాంగిల్స్ తో పాటు నెక్ చైన్స్ ని ప్రెసెంట్ చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ జువెలరీ ఐటమ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీ షేప్ తో ఉండే ఒక పెండెంట్ ను తమన్నా తాజాగా షేర్ చేసింది. ఇందులో స్విమ్ సూట్ ధరించి తన కొత్త మోడల్ జువెలరీ నెక్ చైన్ ని ఇంట్రడ్యూస్ చేసింది.మొత్తానికైతే మిల్కీ బ్యూటీ తమన్నా ఒక వైపు తన అందాలు ఆరబోస్తూనే మరొకవైపు తన జువెలరీ బ్రాండ్ ను ప్రమోట్ చేస్తూ మరింత ప్రేక్షకాదరణ పొందే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూనే ఆమె షేర్ చేసిన జువెలరీ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా అటు అందాలు ఆరబోస్తూనే ఇటు బ్రాండ్ ప్రమోట్ చేస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ.తమన్నా విషయానికి వస్తే.. శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమై హ్యాపీడేస్ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. తన అందం , నటనతో ఎన్టీఆర్, చిరంజీవి, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక స్పెషల్ సాంగ్ లలో కూడా నర్తిస్తూ.. ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ అదే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలను లైన్లో పెట్టిన ఈమె ఆ చిత్రాలతో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటుంది.



సాక్షి మాలిక్: రైజింగ్ స్టార్ బ్యాలెన్సింగ్ గ్లామర్ మరియు గ్రిట్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com